# నుప్పు కడుపులు

బాగా రేత్తి రవుతుండది. ఆ యీదిలో సీకటి గాడాందకారం.

'మాదాకోళం అమ్మగోరూ!' అ నరిశాడు పోలాయి, వాములు అంటుకుంటే గొడ్డు అరిసినట్టు.

'యీడ బయింగుంటది. ఆతల యీదికి ఎల్దాం పదయ్యా' అంది పోలాయి పెళ్లాం సుబ్బాం

'ఏ యీదయితే ఏవేఁ జగమంతు డుండాలగానీ, పదా.' అన్నాడు పోలాయి, సుబ్బాం బుజమ్మీన బరువుమోపుతా.

'యీ యీదిలో ఎవురేం పెట్టరయ్యా, నువు యినవూ.'

'నువు సందేల యాడో తినొచ్చావులేయే. మూలుగుతో కూకుండ నాకేడ దొరుకుద్ది గానీ.'

'అది గందుకే రగిలేది! మొదుట్నుంచీ నీకేందో లోన కొట్టుకుంటనే వుంది-అట్టి తూల్తా వేందీ—!'

'నా కల్లు తిరుగుతుండై- కాత్తె పొట్టుకో - మాదాకోళం అమ్మగోరూ?' గొంతు గుడగుళ్ళాడింది పోలాయికి.

'యిదేందయ్యా నువ్వా, యింటో కూకోమంటే—'

'మాట రాటంలా -కాత్తె అరూ; ఎవురేవన్నా పెడ్తారూ—'

'నా సేతగాదయ్యా, నామాట ఎవురూ యిన్రూ.'

'వుక్ వుక్ -వుఁ -పొట్టుకో—'

'యిదేంది బాబో' - 'మాదాకోళం అమ్మగోరూ?'

'వుకుక్ -అసె పెద్దగా అరూ—'

'అయ్యో -'ఓ అమ్మగోరూ'?'

'అమ్మగోరూ -' పోలాయి గొంతులో మేకు బిగుత్తుండది.

'అయ్యో అట్ట జారిపోతాడేందమ్మో - అదేందీ - ఓమ్మో - 'అమ్మగోరూ'—'

*